




# మనం

## ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం । 07 । అక్టోబర్ । 2023 । పేజీలు : 9


## సిఎం అల్పాహార పథకం ప్రారంభం

- ఆకలి నివారించడం పౌష్టికాహార లోపాన్ని తగ్గించేందుకే పథకం
- ఎంఎల్ఏ వనమా

2 లో


# విద్యావ్యవస్థ బలోపేతం దిశగా అడుగులు


రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి అల్పాహారం పథకం అమలు

ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించిన మంత్రి పువ్వాడ



# ఆకట్టుకున్న డ్రోన్ లేజర్ షో









మిగతా 2లో..



ఖమ్మం నగరంలోని ట్యాంక్ బండ్‌పై నిర్వహించిన మెగా డ్రోన్ ప్రదర్శన చూపరులను అలరించింది. మొత్తం 400 డ్రోన్లతో నిర్వహించిన ప్రదర్శనఆధ్యాంతం అత్యద్భుతంగా సాగింది. ఎన్‌టిఆర్ గార్డెన్స్ చుట్టు దాదాపు 10 వేల మందితో కేరింతల మధ్య సందడి చేయగా.. సింగర్స్ తన పాటలతో యువతను ఉత్తేజపరిచారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సిపి విష్ణు ఎస్ వారియర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు సర్వే ప్రారంభం

**సత్తుపల్లి నియోజకవర్గంలో 25143 కుటుంబాలు**

**బోనకల్ మండలంలో 4922 కుటుంబాలకు లబ్ధి**

**మొత్తం రూ. 3006.50 కోట్ల రూపాయలు వెచ్చింపు**

**ఖమ్మం, అక్టోబర్ 6(మనం బ్యూరో :** జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గం, మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలాల దళిత కుటుంబాలకు ప్రభుత్వం దళితబంధు మంజూరుచేస్తూ జీవో 16 ని సెప్టెంబర్ 30న విడుదల చేసిందని, ఇట్టి ఆదేశాల మేరకు శుక్రవారం నుండి సత్తుపల్లి నియోజకవర్గం, బోనకల్ మండలాల్లో దళితబంధు సర్వే ప్రక్రియ ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. వచ్చే రెండు రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి, లబ్దిదారులకు యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ చేపడతామన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 77455 మంది ఎస్సి జనాభా ఉండగా, 25143 కుటుంబాలు ఉన్నట్లు, బోనకల్ మండలంలో 14567 మంది ఎస్సి జనాభా ఉండగా 4922 ఎస్సి కుటుంబాలు ఉన్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా మొత్తం 30065 ఎస్సి కుటుంబాలకు కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున మొత్తం రూ. 3006.50 కోట్ల రూపాయలు అందనున్నాయి. సత్తుపల్లి నియోజకవర్గం, బోనకల్ మండలాలను 35 క్లస్టర్లుగా విభజించి, ఒక్కో క్లస్టర్ కి ఒక జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా, మండల స్థాయిలో పర్యవేక్షణకు ఒక్కో మండలానికి ఒక ఉన్నతాధికారిని ప్రత్యేక అధికారిగా నియమించినట్లు ఆయన తెలిపారు. సర్వే ప్రక్రియ రెండు 2లో...


నమస్తే ఖమ్మం

అందరినీ అలరించే అద్భుత ఫ్యాషన్ మాల్

ప్రముఖ సినీతార కుమారి రీతు వర్మ గారిచే

ఈరోజే శుభారంభం

తప్పక విచ్చేయండి...

ప్రారంభోత్సవ ఆఫర్లతో ఈ పండగ షాపింగ్ చేయండి



ముందెన్నడూ చూడని ఫ్యాషన్లు

అందరికీ అందుబాటు ధరలు



బంగారు ఆభరణాలను మించిన డిజైన్లలో

వెండి ఆభరణాలు

92.5 సిల్వర్ జ్యుయలరీ

4 రకాల పాలిష్‌లు | ప్రత్యేకమైన డిజైన్లు | 70 శాతం మార్పిడి విలువ

జె.సి. మాల్®

ఫ్యాషన్ ఫర్ ఆల్

2 టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, ఖమ్మం

పట్టు శారీస్ • డిజైనర్ శారీస్ • ఫ్యాన్సీ శారీస్ • కాటన్ శారీస్ • హ్యాండ్లూం శారీస్ • చుడీదార్స్ • గాఘ్రాస్ • డ్రస్ మెటీరియల్స్ • వెస్ట్రన్ వేర్ • ఇండో వెస్ట్రన్ వేర్ • మెన్స్‌వేర్ • కిడ్స్‌వేర్

# విద్యావ్యవస్థ బలోపేతం దిశగా అడుగులు

**ఖమ్మం, అక్టోబర్ 6(మనం బ్యూరో) :** రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నుండి మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టిందని, ప్రజా సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలువనుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న 'ముఖ్యమంత్రి అల్పాహారం' పథకాన్ని మంత్రి స్థానిక రోటరీ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి చిన్నారులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఇప్పటికే ఉదయం వేళల్లో రాగిజావను అందిస్తుండగా, మధ్యాహ్న భోజనాన్ని గుడ్డుతో పాటు అందిస్తున్నామన్నారు. ఈ రెండింటికి మధ్యలో ఇకపై అల్పాహారంగా కిచిడీ, పొంగల్, ఉప్మా వంటి వాటిని విద్యార్థులకు అందించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించడం మంచి విషయం అన్నారు. అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని అన్ని స్థాయిల విద్యార్థులకు ఈ అల్పాహారాన్ని ఇక నుండి ప్రతి రోజూ ఇవ్వనున్నామని ఆయన తెలిపారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు వెనుకాడే పరిస్థితుల నుండి నేడు ఎమ్మెల్యే, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి లు ఇతర ప్రజాప్రతినిధుల దగ్గరికి సిఫారసు కోసం వెళ్తున్నారని అంటే ప్రభుత్వ విద్య ఏ స్థాయికి చేరిందో అర్థం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందని అందుకు గాను బడ్జెట్ లో అధిక నిధులు విడుదల చేస్తూ విద్యా ప్రమాణాలను ఉన్నతస్థాయికి తీసుకెళ్ళిందన్నారు. ఒకప్పుడు పాఠశాలలో రేకుల షెడ్ ల కింద వంట, దొడ్డు బియ్యంతో భోజనం, సరైన వసతులు లేక, అరకొర నిధులు, నిర్వహణ లోపం ఇలా అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడిన ఘటనలు చూశామని, కానీ నేడు ఆ పరిస్థితులను అధిగమించి ప్రతి పాఠశాలలో ప్రత్యేక కిచెన్ గదులు, నిధులు, సన్న బియ్యం అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వం విద్య యొక్క అవశ్యకతను గుర్తించి, మన ఊరు-మన బడి, మన బస్తీ-మన బడి పథకాన్ని రూపొందించి దశల వారీగా అన్ని ప్రభుత్వం పాఠశాలలో కార్పొరేట్ కు ధీటుగా అన్ని వసతులు, సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, నియోజక వర్గానికి ఒక పాఠశాల చొప్పున పైలట్ ప్రాజెక్టుగా ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభోత్సవం చేసుకున్నట్లు తెలిపారు. దసరా సెలవుల తర్వాత జిల్లాలోని అన్ని పాఠశాలలకు పథకాన్ని అందించనున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్యతో, పిల్లలు ఆరోగ్య వంతంగా ఉండడానికి పౌష్టికాహారం ఇస్తున్నట్లు తెలిపారు. భావి తరాల పిల్లలు దేశానికి ఆస్తి అని, ఆరోగ్యవంతమైన మానవ వనరులకు పౌష్టికాహారం ఎంతో అవసరమని అన్నారు. 1980 లో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టారని, తిరిగి 50 సంవత్సరాల తర్వాత ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రవేశపెట్టినట్లు, ఇది ఒక మైలురాయి అని ఆయన తెలిపారు. 1 నుండి 10వ తరగతి పిల్లలందరికీ ఈ పథకం వర్తింపజేస్తామని, ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో అల్పాహారం తీసుకొని, పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,స్థానిక కార్పొరేటర్ జాన్ బీ, డిఇఓ ఏ. సోమశేఖర శర్మ, డిడబ్ల్యుఓ సుమ, ఎంఇఓ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో సిఎం అల్పాహార పథకం ప్రారంభం

**– ఆకలి నివారించడం పౌష్టికాహార లోపాన్ని తగ్గించేందుకే పథకం**

**– ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 6 (మనంప్రతినిధి):** తరగతి గదిలో ఆకలి నివారించడం , పౌష్టికాహార లోపాన్ని తగ్గించేందుకు విద్యార్థులకు సియం అల్పాహార పథకం ఎంతో ఉపయోగ పడుతుందని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు తెలిపారు . శుక్రవారం కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని లక్ష్మిదేవిపల్లి మండలం, ఇందిరానగర్ లోని మండల ప్రాథమిక పాఠశాలలో సియం అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్యాలయం, దేవాలయం, వైద్యాలయం ఎంతో ప్రసిద్ధమైనవని చెప్పారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ప్రసాదించేది విద్యాలయమని , పేద కుటుంబాల విద్యార్థులకు ఈ పథకం వరమని చెప్పారు . ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం ద్వారా అల్పాహారం అందించనున్నట్లు చెప్పారు . విద్యార్థులకు ఉదయం రాగి జావ , అల్పాహారం , మధ్యాహ్నం పోషకాలతో కూడిన భోజనం అందిస్తున్నామని , దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని ఈ పథకాలు మన రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్నట్లు చెప్పారు . విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఐఏఎస్ , ఐపిఎస్ , ఇంజనీర్లు , డాక్టర్లు , సైంటిస్టులు వంటి ఉద్యోగాలు సాధించి మన ప్రజలకు సేవలందించాలని ఆయన విద్యార్థులకు సూచించారు . విద్యార్థులకు మంచి భవిష్యత్తు రావాలని ఆయన ఆకాంక్షించారు . విద్యార్థులకు ఉదయం పోషకాలతో కూడిన అల్పాహారం అందించేందు సియం ఈ పథకాన్ని చేపట్టినట్లు చెప్పారు . ప్రభుత్వ పాఠశాలల్లో నేడు నాణ్యమైన విద్యాభోదన జరుగుతున్నదని చెప్పారు . రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తున్నదని , అందులో భాగంగానే పాఠశాలలు , కళాశాలలు , యూనివర్శిటీలు , వైద్య కళాశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు . విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు గొప్ప పథకానికి అంకురార్పణ చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావుకు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు . విద్యార్థులకు పోషక విలువలున్న ఆహారాన్ని అందించేందుకు సియం అల్పాహార కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు . శుక్రవారం లక్ష్మిదేవిపల్లి మండలం , ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలో సియం అల్పాహార పథకాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో సియం అల్పాహార కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు . అశ్వారావుపేటలో బిసి కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 55 మంది విద్యార్థులకు , భద్రాచలం తాతగుడి సెంటర్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 159 మంది విద్యార్థులు , కొత్తగూడెం నియోజకవర్గంలో లక్ష్మీదేవిపల్లి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 115 మంది విద్యార్థులు , పినపాక నియోజకవర్గంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 124 మంది విద్యార్థులు , ఇల్లందులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్టేషన్ బస్తీ నందు 45 మంది విద్యార్థులకు మొత్తం 498 మంది విద్యార్థులకు అల్పాహార పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు . దసరా సెలవులు అనంతరం జిల్లాలోని 1387 పాఠశాలల్లో ఈ పథకాన్ని వర్తింప చేస్తామని , ఈ పథకం ద్వారా 96,897 మంది విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు చెప్పారు . సోమవారం నుండి శనివారం వరకు ప్రతి రోజు విద్యార్థులకు అందించే అల్పాహారం యొక్క మెనూను అన్ని పాఠశాలలకు పంపినట్లు చెప్పారు . విద్యార్థులు ఉదయం పాఠశాలలకు రాగానే అల్పాహారం అందిస్తామని చెప్పారు . విద్యార్థులకు చిన్నతనం నుండే పోషక విలువలున్న ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టినట్లు చెప్పారు . విద్యార్థులు పరగడుపున ఉంటే సక్రమంగా చదవలేరని గ్రహించిన ప్రభుత్వం ఈ పథకం ద్వారా అల్పాహారం అందిస్తున్నట్లు చెప్పారు . విద్యార్థులకు ఇష్టమైన ఆహారాన్ని అందిస్తున్నామని , తదుపరి ఇష్టంగా చదవాలని చెప్పారు . విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన శాసనసభ్యులు , కలెక్టర్ చాలా బాగా చేశారని హెచ్ఎంను , ఉపాధ్యాయులను , వంటవారిని అభినందించారు . ఇదే నాణ్యత పాటించి ప్రతి రోజు విద్యార్థులకు అల్పాహారం అందించాలని పేర్కొన్నారు . మండలస్థాయిలో అన్ని పాఠశాలల్లో మండల నోడల్ అధికారులు పర్యవేక్షణ చేస్తారని చెప్పారు . పథకం నిర్వహణ పర్యవేక్షణకు నియోజకవర్గాలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు చెప్పారు . అనంతరం అల్పాహారం యొక్క మెనూ కరపత్రాలను , గోడపత్రికలను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటాచారి , జడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావు , ఎంపిపి భూక్యా సోనా , సర్పంచ్ పూనెం నాగేశ్వరావు , సంక్షేమ అధికారి విజేత , సియం అల్పాహార ప్రత్యేక అధికారి స్వర్ణలత లెనీనా , ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ , యంపిటిసి కొల్లు పద్మ , ఎస్ఎంసి ఛైర్మన్ చాంద్పాషా తదితరులు పాల్గొన్నారు .



# బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు

**కుల, చేతి వృత్తుల వారికి ఆర్థికాభివృద్ధి**

**రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం, అక్టోబర్ 6(మనం బ్యూరో) :** రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని, కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి ఆర్థికాభివృద్ధికి చేయూతనందిస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఖమ్మం నగరం భక్త రామదాసు కళాక్షేత్రంలో బీసీ బంధు పథకం క్రింద రూ.3 కోట్ల రూపాయల విలువ గల చెక్కులను 300 మంది లబ్దిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంతరించి పోతున్న కులవృత్తులకు జీవం పోయాలనే ముఖ్య ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి కుటుంబానికి వంద శాతం సబ్సిడీతో లక్ష రూపాయల సాయం అందించేందుకు బీసీ బంధు పథకం ప్రవేశ పెట్టారని తెలిపారు. కులవృత్తులకు జీవం పోయడంతో పాటుగా ప్రతి కార్మికుడు కార్మికుడిగా మిగిలి పోకుండా యజమాని కావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వర్యులు నిరుపేద కుటుంబాలకు బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నేడు అందిస్తున్నదని అన్నారు. కుల వృత్తులకు ప్రభుత్వం లక్ష రూపాయలు అందచేస్తుందిని, రుణం కాదని ఇది గ్రాంట్ అని మంత్రి వివరించారు. తిరిగి చెల్లించాల్సిన పని లేదని స్పష్టం చేశారు. తమ వ్యాపార పనిముట్లు కొనుగోలు చేసుకోవడానికి సహాయ పడాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు ఆర్థిక సహాయం అందిస్తున్నదని దీన్ని సద్వినియోగించుకుని బిసిలు ఆర్థికంగా ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. బిసి బందు పథకం ద్వారా అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం ప్రతీ నెల కొనసాగే నిరంతర ప్రక్రియ అని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, నేడు పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ గౌరవంగా జీవించాలనే ఉదేశ్యంతో కులవృత్తులను బలోపేతం చేస్తున్న మహనీయుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. అణగారిన వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కులవృత్తులు, చేతివృత్తులకు ఆపన్న హస్తం అందించి ఆదుకుంటున్న ఏకైక సీఎం కేసీఆరేనని అన్నారు. మన కుటుంబాన్ని ఆదుకుంటున్న ముఖ్యమంత్రికి అండగా నిలవాలని మంత్రి కోరారు.కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బిసి సంక్షేమ శాఖ జిల్లా అధికారి జ్యోతి, కార్పొరేటర్లు మక్బూల్, బుర్రి వెంకట్ కుమార్, గజ్జెల లక్ష్మీ, దోన్వాన్ సరస్వతి, ముక్కాల కమల, పసుమర్తి రాంమోహన్, పాకాలపాటి విజయ నిర్మల, రావూరి కరుణ, బుడిగం శ్రీనివాస్, దాదే అమృతమ్మ, చిరుమామిళ్ళ లక్ష్మీ, దండా జ్యోతి రెడ్డి, నిరీషా రెడ్డి, మందడపు లక్ష్మీ, దనాల రాధ, కురాకుల వలరాజ్, మోతారపు శ్రావణి, రఘునాథపాలెం మండల జెడ్పీటీసీ ప్రియాంక, వైస్ ఎంపిపి గుత్తా రవి, సర్పంచ్ లు మాదంశెట్టి హరి ప్రసాద్, మెంటెం రామారావు, ప్రదీప్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దళితబంధు సర్వే ప్రక్రియ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

రోజుల్లో పూర్తిచేసి, ప్రతి దళిత కుటుంబానికి వారు కోరే యూనిట్ల గ్రౌండింగ్ కి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. లబ్ధిదారులు యూనిట్ల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, కుటుంబంలోని వారే యూనిట్లను పూర్తి స్థాయిలో నిర్వహించుకొనేలా ఉండాలని ఆయన తెలిపారు. అనుభవం, నైపుణ్యం గల యూనిట్లను ఎంచుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆయన తెలిపారు. జిల్లాలో మొదటి విడతగా చింతకాని మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని, మండలంలోని 3642 దళిత కుటుంబాలకు, నియోజకవర్గానికి 100కుటుంబాల చొప్పున 483 కుటుంబాలకు, మొత్తంగా 4125 కుటుంబాలకు కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున రూ. 412.50 కోట్లు అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి దళితులు చేరుకోవాలని ఆయన అన్నారు. దళితులు సమాజంలో గౌరవంగా బతకాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి, అమలుచేస్తుందని అన్నారు. దళితులను ఆర్థిక, సామాజిక వివక్ష నుండి దూరంచేసి, వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు.

# మనస్సాక్షికి సమాధానం చెప్పుకునేలా పనిచేయాలి

## ...టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఎస్.కె అఫ్జల్ హాసన్

**కల్లూరు, అక్టోబర్ 06( మనం న్యూస్):** ఏ వృత్తిలో ఉన్నా ఏ పని చేసున్నా మనం చేసే పనిని నిజాయితీగా నిర్భయంగా చేయాలని, మనస్సాక్షికి సమాధానం చెప్పుకునేలా చేసేవారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఎస్.కె అఫ్జల్ హాసన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన టీఎన్జీవోల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి టిఎన్జీవోల పాత్ర మరువలేనిదని, 100 శాతం కష్టపడి పనిచేసి ఫలితాన్ని ఆశించడం తప్పులేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం ఐ ఆర్ ప్రకటించిందని కానీ 14 శాతం ఇస్తే బాగుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. సమిష్టిగా పనిచేస్తే ఖచ్చితంగా ఫలితాలు వస్తాయని అన్నారు. టీఎన్జీవో నాయకత్వంపై నమ్మకంతో అనేకమంది ఉద్యోగస్తులు టీఎన్జీవో ను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. నమ్మకంతో వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని కనీసం రెండు సంవత్సరాల ఉద్యోగురీత్యా విధులు నిర్వహిస్తూ హౌసింగ్ సొసైటీ ద్వారా సభ్యత్వము తీసుకున్న ప్రతి ఒక్క ఉద్యోగి కు ఇళ్లస్థలం అందేలా కృషి చేయడం మా ప్రధాన లక్ష్యమని అన్నారు. కల్లూరు యూనిట్ లో పనిచేసి పదోన్నతి పై వెళ్లిన వజీరుద్దీన్ ,తాడేపల్లి కిరణ ను సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆ స్థానాలను భర్తీ చేస్తూ నూతన అధ్యక్షుడిగా సువర్జన్ పాల్, కార్యదర్శిగా కె నరేష్ ఉపాధ్యక్షుడిగా వెంకట రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి ఆర్ వి ఎస్ సాగర్, కేంద్ర సంఘం జాయింట్ సెక్రెటరీ జిఎస్ ప్రసాద్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు సాబాస్ జ్యోతి, వైరా యూనిట్ ట్ అధ్యక్షులు స్వప్న, నేలకొండపల్లి అధ్యక్షులు వెంకటరెడ్డి, జిల్లా ట్రెజరర్ భాగం పవన్, టౌన్ ప్రెసిడెంట్ నాగుల్ మీరా, టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లో చేరికలు

## ... ఎమ్మెల్యే కందాళకి ఘనస్వాగతం



**కూసుమంచి, అక్టోబర్ 6(మనం న్యూస్):** మండలంలోని నేలపట్ల గ్రామం లో వివిధ పార్టీలకు సంబంధించిన 100 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ లో చేరాయి. వారికి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ ,నేలపట్ల ఎంపీటీసీ , పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, కొక్కరేని సీతారాములు, సోషల్ మీడియా అధ్యక్షుడు బాలకృష్ణ , మోరే ప్రశాంత్, ఓ శ్రీనివాసరెడ్డి, రామ సహాయం బాలకృష్ణారెడ్డి, చాట్ల పరశురాం, మల్లేడు వెంకటేశ్వర్లు, దోమల వెంకులు , పోచారం ఎంపీటీసీ పొట్ట అంజయ్య , నాయకునిగూడెం సర్పంచ్ కాసాని సైదులు , జిల్లా చెరువు సర్పంచ్ కొండా సత్యం, మహిళలు, పార్టీ నాయకులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాముల సంగయ్య విగ్రహావిష్కరణ

**మధిర, అక్టోబర్ 6(మనం న్యూస్)**:చిలుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నాయకులు దివంగత పాముల సంగయ్య విగ్రహాన్ని ఎంఎల్ఏ, సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం చిలుకూరు గ్రామ సర్పంచ్ నిడమనూరి సంధ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ పాముల సంగయ్య చిలుకూరు గ్రామంలో పుట్టటం గ్రామ ప్రజల అదృష్టమని అన్నారు. సంగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా ఉండటమే కాకుండా గ్రామ అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలతో మమేకమై తన రాజకీయ జీవితం గడిపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి వార్డ్ మెంబెర్ నుంచి ఎంపీపీ వరకు పదవులు పొందారని తెలిపారు. ప్రజా జీవితం లో పార్టీ లకి అతీతంగా ప్రజల కు అవసరం అయిన పనులను ఆయన స్థాయిలో చేశారని పేర్కొన్నారు. సంగయ్య చిలుకూరు గ్రామానికి సంబంధించి రాష్ట్ర స్థాయిలో మాట్లాడి గ్రామానికి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు. ఈ రోజుల్లో రాజకీయాల్లో వచ్చే వారు సంగయ్య ని ఆదర్శవం తంగా తీసుకోవాలి, ఆయన లాగా 10 మంది కోసం జీవించ గలిగితే ప్రజల మనసుల్లో, గుండెల్లో చిరిస్తాయి గా నిలిచిపోతారని అన్నారు. రాజకీయ నాయకులు చనిపోతే నాలుగు రోజులు మాట్లాడుకుంటారు వదిలేస్తారు కానీ ఇలా విగ్రహాలు పెట్టాలంటే ప్రజల మనసులో స్తానం సంపాదించాలి. సంగయ్య విగ్రహం ఆవిష్కరించటం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు .ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువాళ్లా దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు మువ్వా వెంకయ్య బాబు, నిడమనురి వంశీకృష్ణ మరియు కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో చెందిన నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జడ్పీ ఛైర్మన్



**మధిర, అక్టోబర్ 6 (మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ లోని 22వ వార్డు నందు సుమారు 23లక్షల విలువ చేసే సిసి రోడ్ నిర్మాణ పనులుకు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ , మునిసిపల్ చైర్మన్ మొండితోక లత శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విద్యాలత ,2 వార్డ్ కౌన్సిలర్ ఇక్బల్, 3వ వార్డు కౌన్సిలర్ కర్నాటి భారతి , 22వ వార్డు కౌన్సిలర్ కట్టా గాంధీ , మున్సిపల్ కమిషనర్ రమాదేవి , ఏఈ నరేష్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు , అధికారులు, వార్డు సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

# 10న ఖమ్మం లో నిరుద్యోగ ర్యాలీ

## ....డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరావు

**బోనకల్, అక్టోబర్ 6(మనం న్యూస్):** నిరుద్యోగ సమస్యపై ఈ నెల 10న ఖమ్మంలో పెవిలియన్ గ్రౌండ్ నుండి పాత కలెక్టరేట్ వరకు నిరుద్యోగ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ పేర్కొన్నారు. మండలంలోని గోవిందాపురంలో శుక్రవారం తమ్మరపు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన డివైఎఫ్ఐ గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా భర్తీ చేయట్లేదని విడుదల చేసిన నోటిఫికేషన్ సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి బోర్డులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని దీని ద్వారా కోర్టుల జోక్యంతో అనేక అ ఎ్ క్ త్ ఎ్ క్ లు బయటపడుతున్నాయని అన్నారు. పరీక్ష రద్దయి విలువైన సమయాన్ని ధనాన్ని యువత కోల్పోతున్నారని గ్రూప్ వన్ పరీక్ష హాజరైన అభ్యర్థులకు రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్,గోపి,శ్రీ కాంత్,సైదులు,నరేష్, రవి, వాలీ,బాజీబాబా,నాగేశ్వరావు, రజిని,సుశాంత్,క ోటేశ్వరరావు ,ప్రవీణ్,స ందీప్,సత్యనంద్,రాము నాగరాజు,గురుషా తదితరులు పాల్గొన్నారు.



# రెగ్యులరైజేషన్ చేయాలని ఏఎన్ఎంల ధర్నా

**కారేపల్లి, అక్టోబర్ 6 (మన న్యూస్):** సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తూ ప్రజల సేవకు శ్రమిస్తున్న తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సెకండ్ ఏఎన్ఎంలు మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డులో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం లు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పనిచేస్తున్నా రెగ్యులరైజేషన్ కాకపోవడంతో తమకు సరైన గుర్తింపు లభించడం లేదన్నారు. గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చినట్టుగా వెంటనే తమకు ఉద్యోగ భద్రత కల్పించాలం న్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ సేవలను గుర్తించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఈ ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. సుమారు గంటకు పైగా రాస్తారోకో నిర్వహించడంతో ఖమ్మం–ఇల్లందు ప్రధాన రహదారిపై పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు కల్పన, పుష్ప, నీలా, విజయలక్ష్మి, అనిత, నాగమణి, చంద్రకళ, నాగమణి, కోటమ్మ పాల్గొన్నారు.



# మధిరకు సబ్ కోర్ట్ మంజూరు

**మధిర, అక్టోబర్ 6 (మనం న్యూస్)**:తెలంగాణప్రభుత్వం ,న్యాయశాఖ విడుదల చేసిన ఒక ప్రభుత్వ ఉత్తర్వులో ఖమ్మం జిల్లా మధిరలో సీనియర్ సివిల్ జడ్జి మరియు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టులను ఏర్పాటు చేయటం గురించి న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గత కొన్ని దశాబ్దాలుగా ప్రాంత ప్రజలు , రాజకీయ నాయకులు, కక్షిదారులు మరియు న్యాయవాదుల పోరాటాల ఫలితంగా మధిర ప్రాంతంలో సబ్ కోర్టు ఏర్పాటు సాధ్యమైందని అందుకుగాను తెలంగాణ ప్రభుత్వానికి మరియు సహకరించిన న్యాయమూర్తులు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు అందరికీ మధిర బార్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఉద్యమకారుల డిమాండ్లను బీఆర్ ఎస్ మ్యానిఫెస్టోలో చేర్చాలి...

..రేపటి నుండి ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేత...
..మీడియా సమావేశంలో పగడాల నరేందర్

**ఖమ్మం, అక్టోబర్ 6(మనం న్యూస్):** తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో పాల్గొని జైళ్లకు వెళ్లి కేసులు పాలైనా బంగారు తెలంగాణ లో కేసీఆర్ బాటలో నడుస్తున్నామని, తమ డిమాండ్లను పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చాలని ఉద్యమకారుడు, పార్టీ వ్యవస్థాపక సభ్యుడు పగడాల నరేందర్ కోరారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు నామినేటెడ్, పార్టీ పదవుల్లో అవకాశం కల్పించాలని, కేసులు అనుభవించి, జైలు జీవితం గడిపిన ప్రతి ఉద్యమకారుడికి పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఉద్యకారుడికి 500 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి నాయకులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం వాటా కేటాయించాలని , అన్ని ప్రభుత్వ పథకాల్లోనూ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో బీఆర్ ఎస్ విద్యావిభాగం రాష్ట్ర కార్యదర్శి రడం నరేష్ గౌడ్, బీఆర్ ఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఎండి హుస్సేన్, విద్యా విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు లింగనబోయిన సతీష్, ఖమ్మం నియోజకవర్గం యువజన మాజీ అధ్యక్షుడు కోడి రెక్క ఉమా శంకర్, ఉద్యమ కారుడు దరిపల్లి వీరబాబు, రాష్ట్ర యువజన నాయకులు నందిగామ రాజ్ కుమార్, నగర బీసీ సెల్ నాయకుడు తీగల సతీష్, తెలంగాణ ఉద్యమ కారుడు చల్లపల్లి అజయ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రెసిడెంట్ మెడల్ అవార్డు అందుకున్న ఫైర్ ఆఫీసర్

**మధిర, అక్టోబర్ 6 (మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీలోని ఫైర్ స్టేషన్ నందు ఫైర్ ఆఫీసర్ గా పనిచేస్తున్న యర్రగుంట వెంకటేశ్వరరావు శుక్రవారం హైదరాబాద్ లోని హోమ్ మినిస్టర్ కార్యాలయం నందు తెలంగాణా రాష్ట్ర హోమ్ మినిస్టర్ మహమూద్ అలీ, ఫైర్ సర్వీస్ డైరెక్టర్ జనరల్ యర్రా నాగిరెడ్డి చేతులమీదుగా ప్రెసిడెంట్ మెడల్ అవార్డు అందుకున్నారు. మధిర నియోజకవర్గ పరిధిలోని సుమారు 100 గ్రామాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు తక్షణమే స్పందించి కోట్లాది రూపాయల విలువైన సంపద అగ్నిపాలు కాకుండా చూడటమే కాక ప్రకృతి వైపరీత్యాలలో, రోడ్డు ప్రమాదాలలో, జల విపత్తు సందర్భాలలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి రక్షణకోసం నిర్విరామ కృషి చేస్తున్న ఫైర్ బృందానికి అధికారిగా ఉంటూ సకాలంలో స్పందిస్తున్న ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు ప్రెసిడెంట్ మెడల్ అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని మధిర పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రింట్, ఎల్క్ట్రానిక్ మీడియా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మున్ముందు మరిన్ని సేవలు అందిస్తూ పలు అవార్డులు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా మధిర ఫైర్ సిబ్బంది, ఫ్రెండ్స్ షటిల్ క్లబ్ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# ఖమ్మం రూరల్ లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 6(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పెద్దతండాలో మృతి చెందిన ఉర్సు శ్రీను మృతదేహాన్ని, నాయుడుపేట లో మృతి చెందిన పలసల నర్సమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థించారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర అశోక్ నాయక్, బానోత్ భాస్కర్, బానోత్ కిషోర్, బానోత్ హరి, ధరావత్ నారాయణ, యశోదమ్మ, మల్లయ్య, జగదీష్, సంగయ్య, నరేష్, బానోత్ దివ్య, బానోత్ సునీల్ పాల్గొన్నారు.



# దళిత బంధు పేరు తొలగించారని నిరసన

**కారేపల్లి, అక్టోబర్ 6 (మన న్యూస్):** ఉద్యమకారుడిగా, మొదటినుంచి పార్టీలో కొనసాగుతున్న తన పేరును దళిత బంధు లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కారేపల్లి గ్రామానికి చెందిన ఆదెర్ల రాధా గోవింద శుక్రవారం కారేపల్లి బస్టాండ్ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాధా గోవింద్ మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీలోనే పనిచేస్తున్నానని, ఉద్యమకారుడిగా తెలంగాణ రాష్ట్ర సాధనలో పనిచేశానని అటువంటి నన్ను గుర్తించకుండా దళిత బంధు లబ్ధిదారుల జాబితా నుంచి పేరును తొలగించడం అమానుషమైన చర్య అన్నారు. మొదట జాబితాలో తన పేరు ఉందని, ప్రస్తుతం వెలువడిన జాబితాలో పేరు లేకపోవడం పట్ల స్థానిక రాజకీయ నాయకుల హస్తం దాగి ఉందన్నారు. దళిత బంధు పథకంలో స్థానిక నాయకత్వం భారీగా డబ్బులు దండుకుని లబ్ధిదారుల జాబితాలో పేరు నమోదు చేశారని ఆరోపించారు. పేదవాడిగా జీవనం సాగిస్తున్న తనకు దళిత బంధు పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, డబ్బులు ఇవ్వలేదు కాబట్టి తన పేరు అర్హుల జాబితా నుంచి తొలగించారని అన్నారు. తనకు న్యాయం చేకూరేంతవరకు వెనకడుగు వేసేది లేదని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు సైతం వెనుకాడేది లేదని తెలిపారు. రాధా గోవిందుకు దళితబంధు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్, మండల కార్యదర్శి బోళ్ళరామస్వామి డిమాండ్ చేశారు. రాధా గోవిందు చేస్తున్న నిరసనకు మద్దతు తెలిపారు.




## గాయత్రి కోచింగ్ సెంటర్ కు నవోదయ సీటు



**కల్లూరు, అక్టోబర్ 06 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ దగ్గరలో సీనియర్ ఉపాధ్యాయుడు గునుకుల ఈశ్వరరావు సారధ్యంలో నిర్వహిస్తున్న శ్రీ గాయత్రి నవోదయ కోచింగ్ సెంటర్ కు రెండో విడత నవోదయ ఫలితాలలో మరో సీటు వచ్చింది. గతంలో ఇదే కోచింగ్ సెంటర్ నందు విద్యను అభ్యసించి మొదటి ఫలితాల్లో కరీంనగర్ జిల్లాలో రుక్మాపూర్ సైనిక్ స్కూల్ నందు సీటు సాధించిన మోదుగు ప్రేమ్ కుమార్ నవోదయ రెండో విడత ఫలితాలలో జోహార్ నవోదయ పాలేరు నందు సీటు పొందటం పట్ల శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వరరావు ,విద్యార్థి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో నవోదయ ఫలితాల్లో 4 సీట్లు సాధించిన ఘనత గాయత్రి కోచింగ్ సెంటర్ కు ఉంది. భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలకు చక్కటి భవిష్యత్తును అందించడానికి గాయత్రి కోచింగ్ సెంటర్ ఉపయోగపడాలని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.

## నేటి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంపీ నామ పర్యటన



**ఖమ్మం, అక్టోబర్ 06(మనం బ్యూరో):** బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తారని ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. శనివారం జూలూరుపాడు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొనడంతో పాటు కొత్తగూడెం, పాల్వంచ, ఖమ్మంలో పర్యటిస్తారు. ఆదివారం ఖమ్మం, కొణిజర్ల, మధిర, చింతకాని మండలాల్లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ క్యాంప్ ఆఫీస్ పేర్కొంది. ఈ సందర్భంగా పలు కుటుంబాలను కూడా నామ పరామర్శిస్తారని తెలిపింది. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.

## కొండకొడిమలో పశువైద్య శిబిరం



**వైరా రూరల్, అక్టోబర్ 6 (మనం న్యూస్) :** మండలంలోని కొండ కోడిమ గ్రామంలో పశువైద్య శిబిరాన్ని పశుగణాభివృద్ధి సంస్థ వైరా వారి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. నూతనంగా అమలు చేయనున్న లింగ నిర్ధారణ కృత్రిమ గర్భ ఉత్పత్తి వల్ల 9 8 % కేవలం ఆడదూడలు మాత్రమే జన్మిస్తాయని, దీని వల్ల రైతులు రెట్టింపు పాల ఉత్పత్తి పొందవచ్చని సంస్థ కార్య నిర్వహణ అధికారి డాక్టర్ కే కిషోర్, పశువైద్యాధికారి డాక్టర్ ఎం రాకేష్ కుమార్ తెలిపారు. ఈ శిబిరంలో 31 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. 26 దూడలకు నత్తలమందు తాగించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ మిత్ర సూపర్వైజర్ టి లక్ష్మణ చారి, టి వెంకటేశ్వర్లు, జేవివో రామలింగస్వామి, టి రామారావు, వి ఏ ప్రకాష్, గోపాల మిత్రలు డి శేషగిరిరావు, జి నరేష్, ఎస్ కే కాసింసాహెబ్, ఎస్ కే సమద్మియా, ఎస్ కే సుభాని, వి వెంకయ్య, ఈ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువతకు క్రీడా సామాగ్రి అందజేత

## .. యువత ఆటల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి
## ..ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి





**ఆళ్లపల్లి అక్టోబర్ 6 (మనం న్యూస్) :** ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వారిలోని నైపుణ్యతను వెలికి తీయాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాలలోని యువతకు ఆట సామాగ్రిని అందించడం జరుగుతుందని ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామారావు అధ్యక్షతన నిర్వహించిన యువతకు క్రీడా సామాగ్రి అందించే కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని యువత చదువుకోవాలనే ఉద్దేశం ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంతో ఇంటి వద్ద ఉంటూ వ్యవసాయ పనులకు అంకితం అవుతున్నారని, వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఈ ఆట వస్తువులను వారికి అందించడం జరుగుతుందని అన్నారు. ఈ ఆట సామాగ్రి ద్వారా యువతీ యువకులలో శరీరక దృఢత్వంతో పాటు వారి మధ్య స్నేహ భావాలు రేకెత్తుతయని ఆటలలో నైపుణ్యం కనపరిచి ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉండడంతో ఈ ఆట వస్తువులని ప్రతి ఒక్క యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆమె అన్నారు. ఈ ఆట సమగ్రిని పూర్తిగా గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉంచడం జరుగుతుందని యువత ఆట ఆడే సమయంలో వీటిని ఉపయోగించుకొని మరలా తిరిగి కార్యదర్శి కి అప్ప చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీనివాసరావు డిటి అనుష, సర్పంచులు వెంకటనారాయణ, గొగ్గేల ప్రేమగల, గలిగ సమ్మక్క, ఊరికె ఈశ్వరి, మార్కోడు ఉప సర్పంచ్ కుర్రకమల, కార్యదర్శులు నాగరాజు, ప్రవీణ్, రాజా, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, అధికారులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక స్వేచ్ఛపై కేంద్ర ప్రభుత్వ దాడిని ఖండించండి

## ...ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్




**నేలకొండపల్లి, అక్టోబర్ 6(మనం న్యూస్) :** పత్రికా స్వేచ్ఛపై కేంద్ర ప్రభుత్వ దాడిని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోనుకుల సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ నియంతృత్వంగా వ్యవహరించడం దారుణమన్నారు. న్యూస్ క్లిక్ రిపోర్టల్ కార్యాలయంపై దాడి చేసి అక్కడ పని చేస్తున్న 47 మంది జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులు అక్రమ కేసులు బనాయించిన తీరు చాలా దురదృష్టకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యక్తిగత బావ స్వేచ్ఛ ప్రకటన, స్వతంత్రపై దాడి చేయడమే కాక పౌర హక్కులను కాల రాస్తుందని విమర్శించారు. ఉపా చట్టం కింద కేసులను నమోదు చేస్తామని భయబ్రాంతులకు గురి చేయడం బిజెపి అరాచక పాలనకు అద్దం పడుతుందన్నారు. బిజెపి పాలనలో రాజ్యాంగం, ప్రజాస్వామ్య సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలను ఇప్పటికైనా మానుకోవాలని లేనియెడల రానున్న ఎన్నికలలో ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు గణేష్, మహేష్, చందు, మౌలానా, వినయ్, స్వాతి, శ్రావణి, పావని, రజిత తదితరులు పాల్గొన్నారు.

# అధికార,ప్రతిపక్ష పార్టీల రాజకీయ క్రీడను గమనించాలి

## ..భద్రాద్రి అభివృద్ధిలో కమ్యూనిస్టు పార్టీల చెరగని ముద్ర
## ..ఎన్నికల అప్పుడే అధికార ప్రతిపక్షాలకు ప్రజా సమస్యల గుర్తుకొస్తాయి
## .. సిపిఐ పట్టణ విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర నేత రావులపల్లి




**భద్రాచలం, అక్టోబర్ 6( మనం న్యూస్):** రాష్ట్రంలో రాజకీయ క్రీడ మొదలైందని అధికార,ప్రతిపక్ష పార్టీల రాజకీయ క్రీడలను ప్రజలు గమనించి భవిష్యత్తులో తగిన బుద్ధి చెప్పాలని, ఎన్నికల యుద్ధంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల సర్వర్ధవంతంగా పనిచేయాలి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో రాయల రాములు అధ్యక్షతన పట్టణ విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రాంప్రసాద్ మాట్లాడుతూ భద్రాద్రి నియోజకవర్గ అభివృద్ధిలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది అని,అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత అధికార, ప్రతిపక్షాలకు లేదని చిమ్మ చీకట్లు కమ్ముకున్న నియోజకవర్గంలో వెలుగు దారి చూపించింది కమ్యూనిస్టులని, చరిత్రను కనుమరుగు చేయటం ఎవరి వల్ల కాదని అన్నారు.ఎన్నికల అప్పుడే అధికార,ప్రతిపక్ష పార్టీలకు ప్రజా సమస్యలు గుర్తుకు వస్తాయని కానీ ఎన్నికలు ఉన్న లేకపోయినా ఓట్లు ఉన్నా సీట్లు ఉన్నా లేకపోయినా కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజల పక్షాన కొట్లాడుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలని ప్రభుత్వ పథకాలు ఏమి అధికార ప్రతిపక్ష పార్టీల సొంత పథకాలు కావని ఎద్దేవా చేశారు..ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాజకీయ క్రీడలను గమనించి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు..ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్.సీపీఐ పట్టణ నాయకులు మారెడ్డి శివాజీ.బత్తుల నర్సింహులు. మీసాల భాస్కరరావు. లంకపల్లి విశ్వనాథ్. శివ ప్రసాద్. హిమాం ఖాసీం. జక్కం గోపి. సింగు కోటి.రాజుదేవ నాగరాజు. ఏడుకొండలు. బాబు. మారెడ్డి గణేష్. దానియేలు ప్రదీప్. కొలిపాక శివ. రాయల సాయి కిరణ్. వరరాజు. చెన్నకేసవ.రామలక్ష్మి . వరలక్ష్మి. సుశీల. తదితరులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రతతో అనారోగ్యాలు దరిచేరవు

## ఎం పి ఓ శ్రీనివాసరావు



**ఆళ్లపల్లి, అక్టోబర్ 6 (మనం న్యూస్):** మండల పంచాయతీ అధికారి బతేన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని నడిమిగూడెం, బోడాయి కుంట, గ్రామాలలో పరిసరాల శుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులలో మార్పుల వలన విష జ్వరాలు ప్రబలుతున్నాయని ప్రతి ఒక్కరూ వారి వారి ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిలువ లేకుండా మురికి గుంట్టలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దానివల్ల అంటువ్యాధులు, విష జ్వరాల బారిన పడకుండా బయటపడవచ్చు అని తెలిపారు. గ్రామాలను పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో జరుగుతున్న పరిశుభ్రత పనులను పర్యవేక్షించే సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, మర్కోడు సర్పంచ్ కొమరం శంకర్ బాబు, కార్యదర్శిలు తాటి నాగరాజు, వెంకటేశ్వర్లు, జీవన్, ప్రవీణ్, విజయ కుమారి, రమేష్, రాజా, గ్రామ పంచాయతీ సిబ్బంది తదారులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో కాంగ్రెస్ నాయకుల సన్నాహక సమావేశం



**దమ్మపేట, అక్టోబర్ 6(మనం న్యూస్):** దమ్మపేట గ్రామంలో శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకుల ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 8వ తారీకు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు దమ్మపేటలోని వినాయక ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రానున్న రోజుల్లో కార్యచరణ పై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్లు, పంపిణీ



**మధిర, అక్టోబర్ 6 ( మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధి మార్కెట్ యార్డ్ నందు శుక్ర వారం తెలంగాణ ప్రభుత్వం ఆడపడుచులకు ఇచ్చే బతుకమ్మ చీరలు, మరియు స్పోరట్స్ కిట్లు, పంపిణీ కార్యక్రమానికిముఖ్య అతిధిగా ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల రాజు, ట్రైనీ కలెక్టర్ మయాంక్ పాల్గొని ఆడపడుచులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ లతా జయాకర్, కమిషనర్ అంబటి రమాదేవి, మెండెం లలిత, బిఆర్ఎస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు అధికారులు లబ్ధిదారులు మొదలగు వారు హాజరైనారు.

# అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలలో మొండి చేయి

**బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకే అగ్ర తాంబూలం**
**పేద ప్రజలకు ప్రభుత్వ పథకాల అందకపోవటంపై కాంగ్రెస్ నిరసన**
**ఆర్డీవో కి వినతి పత్రం అందచేసిన ఎంఎల్ఏ పొదెం వీరయ్య**



**భద్రాచలం, అక్టోబర్ 6( మనం న్యూస్) :** ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు ఇవ్వకుండా,కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు వర్తింపజేయడంపై భద్రాచల నియోజకవర్గ కాంగ్రెస్ నిరసన తెలిపింది. ఈ నిరసన కార్యక్రమంలో భద్రాచల శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య తెలంగాణ స్టేట్ ఎల్ఈఎం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ పాల్గొని ప్రతి ప్రభుత్వ పథకం పేద ప్రజలకే చెందాలని ఆర్డిఓ కి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పథకాలను పేద ప్రజలకు ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఇచ్చుకుంటూ అర్హులైన పేద ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధికి గౌరవం లేకుండా టిఆర్ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అందరూ జిల్లాలోని అధికారులపై ఒత్తిడి తెచ్చి మరీ వార పార్టీ నాయకులు కార్యకర్తలకి ప్రభుత్వ పథకాల దోచిపెడుతున్నారని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వాలు అందుకుండా దోచుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ దోపిడి దొంగల ముఠాను తెలంగాణ రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు తెలంగాణ ప్రజల సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నవారు భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్,ఎల్ డి ఎం కోఆర్డినేటర్ టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ చింతిరెల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, బలుసు నాగ సతీష్,బంధం శ్రీనివాస్ గౌడ్, భత్తుల తిరుపతయ్య,దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు,చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి,వెంకటాపురం మండల అధ్యక్షులు హుస్సేన్,జిల్లా ఎస్టి సెల్ వైస్ ప్రెసిడెంట్, పులిగుండాల సర్పంచ్ సోఢీ చలపతి,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ ఖాన్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్,కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,సరెళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులతో సమావేశమైన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్



**భద్రాచలం, అక్టోబర్ 6( మనం న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాల భద్రాచలం నందు ఒకేషనల్ ఆర్ట్స్, సైన్స్ విద్యార్థుల తల్లిదండ్రులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిహెచ్ కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల నుండి ఇంటికి వచ్చిన తర్వాత వారి ప్రవర్తన నడవడిక పరిశీలించాలని, అంతేకాకుండా ఆరోజు కళాశాలలో జరిగిన పాఠ్యాంశాలను చదివేటట్లు చూడాలని సూచించారు. సెల్ఫోన్ కు దూరంగా ఉంచాలని, విద్యార్థుల కీలక దశ ఈ ఇంటర్మీడియట్ అని, ఈ దశలో వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు. అంతేకాకుండా కళాశాలలో అధునాతన లైబ్రరీ డ్రింకింగ్ వాటర్ సైన్స్ ల్యాబ్లు లు ఉన్నాయని, ప్రతిరోజు విద్యార్థులతో డ్రిల్ పీరియడ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వ కళాశాలలో జాయిన్ చేసినందుకు వారిని అభినందించారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్కు అంతరాయం కల్గిస్తే చర్యలు

భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్




**భద్రాచలం, అక్టోబర్ 6 (మనం న్యూస్):** ట్రాఫిక్కు అంతరాయం కల్గిస్తూ వాహనాలు పార్కింగ్ చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. పట్టణం లోని పాత మార్కెట్, ఐటీడీఏ రోడ్డు తో పాటు ఇతర ప్రాంతా ల్లో రోడ్డుపై పార్క్ చేసిన లారీలను, ఆటోలను శుక్రవారం గుర్తించారు. వాటి నెంబర్ ఆధారంగా యజమానులకు ఈ–చలానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ షాపుల నిర్వాహకులకు కూడా కౌన్సెలింగ్ నిర్వహించారు. రోడ్లపైకి షాపుల సరుకులను పెట్టవద్దని, నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశంలోనే వాహనాలు పెట్టే విధంగా షాపులకు వచ్చే ఖాతాదారులకు సూచించాలన్నారు. తోపుడు బండ్ల వ్యాపారులు కూడా ట్రాఫిక్ కు అంతరాయం కలిగించకుండా తమ వ్యాపారాన్ని చేసుకోవాలని, ట్రాఫిక్నకు ఎవరైనా అంతరాయం కల్గిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిభందనలు పాటించి రోడ్డు ప్రమాదాలు దూరంగా ఉండాలని ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ లు, కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడాపరంగా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి



**ఖమ్మం, అక్టోబర్6 (మనం న్యూస్) :** క్రీడాపరంగా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం వైరా పట్టణం ఇండోర్ స్టేడియంలో రూ. 112 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ తో కలిసి కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ కేంద్రాల్లో మినీ స్టేడియంలు నిర్మించి, క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తుందని అన్నారు. వైరా మినీ స్టేడియంలో అధునాతన అంతర్జాతీయ ప్రమాణాలతో టెన్నిస్ కోర్ట్, బాల్ బ్యాడ్మింటన్ కోర్టులు రెండు, ఓపెన్ జిమ్ తదితర నిర్మాణాలు చేపట్టామన్నారు. సదుపాయాలు ఏర్పాటు ఒక ఎత్తైతే, వాటిని వాడుకొని, ఎదగడం ఒక ఎత్తని ఆయన అన్నారు. జనాభా అతితక్కువగా ఉన్న చిన్న చిన్న దేశాల నుండి అంతర్జాతీయ క్రీడల్లో పతకాలు సాధించిన ఉసేన్ బోల్ట్, రోజర్ ఫెదరర్ లాంటి వాళ్ళు పుట్టుకొస్తున్నారని, మన దేశంలో ఎంతోమంది ఉన్న, సదుపాయాలు, ప్రోత్సాహం లేక వెలుగులోకి రావడం లేదని ఆయన తెలిపారు. విద్యా, క్రీడా శాఖలు సమన్వయం తో పనిచేసి, పిల్లల్లో ఉన్న సామర్థ్యాన్ని వెలుగులోకి తేవాలని, వారిని ప్రోత్సహించి రాణించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ మాట్లాడుతూ, ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని ఆ రంగంలో రాణించాలన్నారు. క్రీడల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు ఉపయోగించుకొని శారీరకంగా, మానసికంగా దృడంగా తయారవ్వా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, వైరా మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాసరావు, వైరా ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**– మోటాపురంలో గోదాం ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ**

**నేలకొండపల్లి అక్టోబర్6 (మనం న్యూస్) :** ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మోటాపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోదామును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఎంపీపీ వజ్జా రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, కూసుమంచి ఏడిఏ ఎస్ విజయ్ చంద్ర, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఇంటూరి శేఖర్, సొసైటీ చైర్మన్ భాగం హేమంతరావు, వైస్ చైర్మన్ ఇంటూరి అశోక్, దండ పుల్లయ్య, గుడిమల్ల మధు, గుగులోతు వీరు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభించిన ఎంఎల్ఏ

**ఇల్లందు, అక్టోబర్ 6(మనం న్యూస్) :** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డు స్టేషన్ బస్తీలలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (ఉర్దూ) లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 10 తరగతుల విద్యార్థులకు సీఎం అల్పాహారం (బ్రేక్ఫాస్ట్)' కార్యక్రమాన్ని ఎంఎల్ఏ బానోత్ హరిప్రియ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పాల్గొని అల్పాహారాన్ని తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమానికి వంట చేసి వడ్డించే వారు కూడా తమ వంతు కర్తవ్యాన్ని పూర్తి బాధ్యతాయుతంగా సుచిగా రుచిగా వండి విద్యార్థిని విద్యార్థులకు అందించాలని వారు కోరారు. ప్రారంభించి వెళ్లిపోయారని అనుకోకుండా వీలున్నప్పుడల్లా ఆయా పాఠశాలలను సందర్శిస్తూ అల్పాహారం తీసుకుంటానని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ నవీన్, మేనేజర్ అంకు షావలి ,20వ వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మీ,2వ వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి, ఇన్చార్జి .ఎంఈఓ టీ వీ ఆర్ ఎన్ స్వామి. ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీప్రసన్న. ఉర్దూ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆసియా, ఏరియా అంగన్వాడి టీచర్ ఉమాదేవి, మున్సిపల్ అధికారులు,వార్డు కమిటీ సభ్యులు సూర్యనారాయణ, సూర్య నాగ, ఎర్ర ఈశ్వర్, ఈశ్వర్,వీర్ల శ్రీను,తహెర్,ఖాజా,జాఫర్ తదితరులు పాల్గొన్నారు.




# మోకాళ్లపై కూర్చొని మధ్యాహ్న భోజన మహిళ కార్మికుల నిరసన

**ఇల్లందు అక్టోబర్ 06 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో గత తొమ్మిది రోజులుగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు తొమ్మిదో రోజు నిరవధిక సమ్మెలో మోకాళ్లపై కూర్చొని ఖాళీ ప్లేట్లతో నిరసన తెలియజేశారు. శుక్రవారం రోజు కార్యక్రమాన్ని సిఐటియు సీనియర్ నాయకులకు కూకట్ శంకర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు నుండి పిల్లలకు అల్పాహారాన్ని ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటోంది, వారికి వండి వార్చె కార్మికులను పస్తులుంచడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పద్మ జయ రజిని లక్ష్మీ రమణి రాణి విజయ సుజాత పద్మ వెంకటమ్మ తదితరులుపాల్గొన్నారు.



# ఆశావర్కర్ల మానవహారం

**ఇల్లందు, అక్టోబర్ 6(మనం న్యూస్) :** ఆశా వర్కర్లు పట్టణ ప్రధాన రహదారుల లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం 12వ రోజు సమ్మె సందర్భంగా నిరసన ప్రదర్శన, మానవహారం చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆశా వర్కర్లు గత 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం మానవహారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూ ఆశా వర్కర్లు ఫ్రెండ్ కరోనాకాలంలో ఫ్రంట్ లైన్ వారియర్ లుగా ఎన్నో త్యాగాలకు వచ్చి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సేవలు అందించారని అలాంటి ఆశా కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వడంలో ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తుందని నిందించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారికి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చీమల రమణ,ఉమాదేవి, సునిత,చంద్రకళ, విజయ, మల్లేశ్వరి, లక్ష్మి, చంద్రకళ, అరుణ స్వప్న రాధ కరుణ తదితరులు పాల్గొన్నారు.



# 2.26 కోట్లతో సిసి రోడ్ల ప్రారంభోత్సవాలు

## గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

**ఇల్లందు, అక్టోబర్ 06 (మనం న్యూస్):** ఇల్లందు శాసన సభ్యురాలు శుక్రవారం ఇల్లందు మండల పరిధిలోని పలు గ్రామాలలో భానోత్ హరిప్రియనాయక్ కోట్ల రూపాయల నిధుల తో శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోజ్జాయిగూడెం గ్రామపంచాయతీ వేపల గడ్డ గ్రామంలో డిఎంఎఫ్టి నిధుల నుంచి 10లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లను ప్రారంభించారు. భోజ్జాయిగూడెం పంచాయతీలో ఈజీఎస్ నిధుల నుంచి 20 లక్షల అంచనా వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. భోజ్జాయిగూడెం గ్రామపంచాయతీలో ఈజీఎస్ నిధుల నుంచి 40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన 8 అంతర్గత సిసిరోడ్లను ప్రారంభించారు. సుభాష్ నగర్ గ్రామపంచాయతీలో డి ఎం ఎఫ్ టి నిధుల నుంచి 15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన 3 అంతర్గతసిసిరోడ్ల ను ప్రారంభించారు. బాలాజీ నగర్ గ్రామపంచాయతీలో సిడిపి నిధుల నుంచి 20లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన 4 అంతర్గత సిసి రోడ్లను ప్రారంభించారు. బాలాజీ నగర్ గ్రామపంచాయతీలో ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి 20లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన 2 అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో 100% శాతం సిసి ,బిటి రోడ్లను పూర్తి చేసుకున్నాము.. సిసి, బిటి రోడ్ల వల్ల గ్రామాలు చూడ ముచ్చటగా కనిపిస్తున్నాయి అన్నారు.ఇంతటి అభివృద్ధికి సహకరించి, చేయూతనందించిన ముఖ్యమంత్రి కినియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ.గ్రామాలలో అభివృద్ధికి సహకరించిన ఎంపీటీసీలను, సర్పంచ్ లను,వార్డు సభ్యులను అభినందించారు. కెసిఆర్ ని మూడోసారి కూడా ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసి,ఇంకా అనేక అభివృద్ధి పనులను,సంక్షేమ పథకాలను అందుకోవలసిందిగా,ఎమ్మెల్యే గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ ఇల్లందు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం రమేష్ , మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, మండల కో ఆప్షన్ సభ్యులు గాజి, ఎస్సీ సెల్ మండలం ప్రధాన కార్యదర్శి పూదూరి లక్ష్మీనారాయణ. ఎంపీటీసీ శీలం ఉమా, సర్పంచ్ మంగమ్మ, పాయం స్వాతి, నాయకులు నీలం రాజశేఖర్, యాకూబి, శీలం సురేష్, వల్లాల నరసయ్య, కొలిపాక శ్రీను, బానోతు ధర్మ, మహేష్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



### టిఎన్ఎస్ఎఫ్, పోరాట ఫలితంగానే

# ఐటిఐ కాలేజీ, గిరిజన యూనివర్సిటీ మంజూరు

## టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు

**ఇల్లందు, అక్టోబర్ 06 (మనం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ, ప్రకటించిన సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ, నిన్న తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లందుకు ఐటిఐ కాలేజీ ల ఏర్పాటు టిఎన్ఎస్ఎఫ్ పోరాట ఫలితమేనని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కాలం నుండి ఐటిఐ కాలేజ్, మైనింగ్, బిఈడి, కాలేజీలో ఏర్పాటు చేయాలని టిఎన్ఎస్ఎఫ్ , కొన్ని సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తోందన్నారు. గిరిజన ప్రాంతంలోని విద్యార్థులు ఐటిఐ చదవాలన్న 50 కిలోమీటర్ల పై వరకు ప్రయాణించి చదువుకోవాల్సిన పరిస్థితి ఉందని నాటి జిల్లా కలెక్టర్లకు, ఎమ్మెల్యే లకు మొరపెట్టుకున్నామని టిఎన్ఎస్ఎఫ్ పోరాట ఫలితంగా ఇప్పుడు ప్రభుత్వం ఐటిఐ కాలేజీ మంజూరు చేసిందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, అధికారులు, ఏమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజన యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోనే ఉందని అయినప్పటికీ ఇంతకాలం కాలయాపన చేసి తొమ్మిది సంవత్సరాల తర్వాత ప్రకటించారని ఎంతో మందికి మేలు జరిగేదని తెలిపారు. అలాగే మైనింగ్, పీజీ, బిఈడి కాలేజీలను కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# ఆశ వర్కర్లు సమ్మె శిబిరాన్ని ప్రారంభించిన బత్తుల వెంకటేశ్వర్లు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 6 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఆశ వర్కర్లకు పూలదండలు వేసి సమ్మెను కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూర్గంపహాడ్ ఆశ వర్కర్లు సెప్టెంబర్ 25వ తేదీ నుండి ఆశా వర్కర్లు ఉద్యోగ భద్రత, కనీస వేతనం 18000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఇపిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న సంగతి తెలిసినదే. ఈ నేపథ్యంలో 25వ తేదీ నుండి సమ్మెకు దూరంగా ఉన్న బూర్గంపహాడ్ మండల ఆశా వర్కర్లు అక్టోబర్ 6 నుండి నిరవధిక సమ్మెలో పాల్గొ పాల్గొంటామనీ మొరంపల్లి బంజర పిఎస్సి మెడికల్ ఆఫీసర్ కు నోటీస్ అందజేశారు. 18000 ఫిక్స్డ్ వేతనాలు ఇవ్వాలని పారితోషకాలు లేని పనులు ఆశా వర్కర్లతో చేయించవద్దని పని భారాన్ని తగ్గించాలని రికార్డులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేయాలని ఈ సందర్భంగా ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రవ్యాప్త సమ్మెలో తాము కూడా భాగస్వాములు అవుతున్నామని మెడికల్ ఆఫీసర్ కు ఆశా వర్కర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కనకం వెంకటేశ్వర్లు తారా దేవి తిరపతమ్మ కృష్ణవేణి నాగమణి రాధా రత్నకుమారి రాజేశ్వరి వెంకట్ లక్ష్మి కమల కారం పద్మ తదితరులు పాల్గొన్నారు



## ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న గంజాయి పట్టివేత

**భద్రాచలం ,అక్టోబర్ 6 (మనం న్యూస్ ):** భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ ఉత్తర్వుల మేరకు శుక్రవారం నాడు ఉదయం ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద పివిఎన్ రావు ఎస్ఐ, పోలీస్ సిబ్బంది సాధారణ తనిఖీలు చేస్తుండగా గంజాయి పట్టుబడింది.



తమిళనాడు రాష్ట్రం కు చెందిన ముగ్గురు జగదీష్, పచియపన్ విష్ణు, వినోత్ కుమార్ లు మూడు బ్యాగ్ లలో 20 కిలోల గంజాయినీ ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులలోగల మాల్కన్నగిరి పరిసర ప్రాంతాలలో కొనుగోలు చేసి తమిళనాడు లో అమ్ముటకు అక్రమంగా తరలిస్తున్నారు. తనిఖీలో ముగ్గురు పట్టుబడ్డారు. తమిళనాడుకు చెందిన మృగన్ అను వ్యక్తి ఆదేశాల మేరకు మల్కాన్గిరికి చెందిన అఖిల్ అను వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లుగా ఈ ముగ్గురు ఒప్పుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ 4 లక్షలు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగింది.

## పినపాక లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

### బట్టా విజయ్ గాంధీ ప్రచారం

**బూర్గంపహాడ్, అక్టోబర్ 6 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో మాజీ జెడ్పీటీసీ పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బట్టా విజయ్ గాంధీ శుక్రవారం ప్రచారం నిర్వ హించారు. రాబోయే



రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే పలు అభివృద్ధి-సంక్షేమ పథకాలైన మహాలక్ష్మి మహిళలకు ప్రతినెలా 2500/-500/- లకే గ్యాస్ సిలెండర్ ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం, రైతు భరోసా ప్రతిఏటా15000/-రైతులకు-కౌలు రైతులకు12000/-వ్యవసాయ కూలీలకు వరిపంటకు 500/- బోనస్, గృహజ్యోతి ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండు,్లఇల్లు లేనివారికి ఇంటిస్థలం 5 లక్షలు, ఉద్యమకారులకు 250 చ.గ.ల ఇంటిస్థలంయువ వికాసం, విద్యార్థులకు 25 లక్షల వరకు విద్యాభరోసా కార్డు అమలు చేస్తామన్నారు. సారపాక పరిధిలోని గాంధీనగర్ ప్రాంతంలో గ్రామగ్రామాన ఇంటింటికి గడపగడపకు వివరించారు. ఈ కార్యక్రమంలోమాజీ మండల అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు హరీష్ యాదవ్ చర్పా తిరుపతి భూక్యా ప్రవీణ్ కుమార్ గుగులోత్ సాయి వంశీ సుమన్ చల్లా అజయ్ కుమార్ నాగరాజు బొర్రా సత్తి మడకం మహేష్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ లను 100 రోజులలో పూర్తి చేస్తాం'

### రెండో రోజు పాదయాత్రలో కొండూరు సుధాకర్

**కల్లూరు టౌన్, అక్టోబర్ 6(మనం న్యూస్):**కల్లూరు పట్టణ పరిధిలో కాంగ్రెస్ కో ప్రచార కమిటీ చైర్మన్ ,మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు సత్తుపల్లి నియోజక వర్గ నాయకులు కొండూరు సుధాకర్ చేపట్టిన పాదయాత్రలో బాగంగా శుక్రవారం కల్లూరు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో నిరుద్యోగులకు ఎన్నో ఉద్యోగాలు కల్పించామని, మళ్ళీ గెలిపిస్తే వందరోజులలో ఇచ్చిన హామీ లను అమలు చేస్తామని అన్నారు. హామీలలో రైతు భరోసా లో భూమి ఉన్న రైతులకు లేదా కౌలు రైతుల కూడా 15000/-ఇస్తామని, భూమి లేని వారికి 12000/- అందరికీ గృహ నిర్మాణం కోసం 5 లక్షలు తో పాటు ఇండ్ల స్థలం లేనివారికి ఉచితంగా ఇండ్ల స్థలాలు ఇస్తామని అన్రాఉ. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు, మహిళలకు 2000, రుణమాఫీ అమలు చేస్తామని దళిత బందు 12 లక్షల రూపాయలు గా దళితులు అందరికీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, శ్రీధర్ రెడ్డి ,కాటేపల్లి కిరణ్,యంగల సురేష్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని ప్రారంభించిన జెడ్పీ చైర్మన్

**మధిర, అక్టోబర్ 6(మనం న్యూస్):**రాష్ట్ర వ్యాప్తం గా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారాన్ని అందించాలన్న ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయం హర్షణీయం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్టు గా ఒక్కో పాఠశాల ఎంపిక చేయగా నియోజకవర్గంలోని ఖమ్మంపాడు ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని జడ్పీ చైర్మన్ అన్నారు. అల్పాహారం పథకాన్ని మధిర నియోజక వర్గం లో మధిర మండలం లోని యపిఎస్ ఖమ్మంపాడు లో అల్పాహారం పథకాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల.కమల రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తం గా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం అల్పాహారాన్ని అందించాలని ముఖ్యమంత్రి కెసిఆర్







నిర్ణయం తీసుకోవడం హర్షించదగిన పరిణామం అని ఇప్పటికే పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని,మన ఊరు మన బడి లో వేలాది పాఠశాలల రూపు రేకలు మారాయని పేర్కొన్నారు. విద్యార్థులు ,తల్లిదండ్రులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిషినల్ కలెక్టర్ మధు సూధన్ నాయక్ మధిర ఎంపీపీ మెండెం.లలిత, వైస్ ఎంపీపీ సామినేని సురేష్,మధిర ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సాలార్ సాహెబ్ , ఎంఈఓ ప్రభాకర్ సెక్టోరియల్ ఆఫీసర్ రామకృష్ణ,గ్రామ సర్పంచ్ దొండపాటి. రుక్మిణమ్మ, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, అల్పాహారాన్ని అందించడానికి ముందుకొచ్చిన గ్రామ వాసి డిసిసిబి వైస్ చైర్మన్ దొండపాటి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## లంబాడీల ఐక్య వేదిక జిల్లా ఇంచార్జి గా బాలు నాయక్

**కారేపల్లి, అక్టోబర్ 6 (మన న్యూస్):** నిరంతరం బంజారా గిరిజనుల మద్యంతో వారి అభివృద్ధికి తోడ్పడుతున్న బాలునాయక్ కు లంబాడీల ఐక్య వేదిక 'లైవ్' రెండవసారి ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా రెండోసారి నియమించారు. లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త రమేష్ జాదవ్ సింగరేణి మండలానికి చెందిన బానోత్ బాలు నాయక్ ను లంబాడీల ఐక్యవేదిక 'లైవ్' ఖమ్మం జిల్లా ఇంచార్జిగా రెండోవసారి నియమిస్తున్నట్లు






నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా లంబాడిల ఐక్యవేదిక జిల్లా ఇన్చార్జి బానోత్ బాలు నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో లైవ్ జిల్లా ఇన్చార్జిగా రెండోసారి నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త రమేష్ జాదవ్ గుగులోత్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గ్వార్ బొలి ని రాష్ట్ర భాష గా గుర్తించాలని, రాజ్యాంగం 9 వ షెడ్యూల్ లో చేర్చలని దాని కోసం ఇంకా ప్రభుత్వం ఎటువంటి తీర్మానం చేయలేదు అనే విషయాన్ని తెలియ చేసి గిరిజనులను చైతన్యం చేస్తాను అని తెలిపారు.ముఖ్యంగా సేవాలాల్ మహరాజ్ జయంతి, శీత్లా పండుగ,

తీజ్ లాంటి గోర్ ధర్మ పండగలను గుర్తించి వాటిని ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని, లైవ్ చేస్తున్న కార్యక్రమాల గురించి తెలియజేశారు. ప్రతి తండా పంచాయతీ కి రెవెన్యూ హోదా కోసం పని ఎలా చేయాలో, అలాగే ప్రతి పంచాయతీ లో కమ్యూనిటీ భవనా లు ఏర్పాటును గుర్తించి వాటిని బంజారా భవన్ ల పేరుతో నిర్మించాలని కోరారు. లంబాడి ఐక్యవేదిక 'లైవ్' ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన బాలు నాయక్ కు సింగరేణి మండల ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మధిర సబ్ కోర్ట్ మంజూరుకు కృషి చేసినందుకు ధన్యవాదాలు

### ఎంఎల్ఏ భట్టి విక్రమార్కను కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు

**మధిర, అక్టోబర్6 (మనం న్యూస్):** మధిర ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయినా మధిర సబ్ కోర్టు మంజూరు చేయించడంలో కృషి చేసినందుకు మధిర నియోజకవర్గ శాసనసభ్యులు శాసనసభ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్కకి బార్ అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. కోర్టు నూతన భవన నిర్మాణం కోసం ప్రకటించిన 24 కోట్ల రూపాయలు మంజూరు అయ్యేలా కృషి చేయాలని ఈ సందర్భంగా బిల్డింగ్ కమిటీ సభ్యులు కోరారు. భట్టి విక్రమార్క వెంటనే ఫైనాన్స్ కమిటీ అధికారి తో ఫోన్ లో మాట్లాడి మధిరలో కోర్టు నిర్మాణానికి నిధులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. నిధులను మంజూరు చేపించి కోర్టు భవనాన్ని నిర్మిస్తానని బార్ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. బిల్డింగ్ నిర్మాణ కమిటీ సభ్యులు భట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలియజేశారు.మధిర బార్ అసోసియేషన్ సభ్యులు నెల్లూరి రవికుమార్, నంబూరి



జనార్ధన్, కావూరి రమేష్, కట్టా పూర్ణచంద్రరావు, తెలబ్రోలు వెంకటరావు, ఎస్ సతీష్, మరియు నూతనంగా నిర్మించబోయే బిల్డింగ్ కమిటీ సభ్యులు కట్ట పూర్ణచంద్రరావు, సుంకు మోహన్ దాస్, బోజడ్ల పుల్లారావు, దిరిశాల జగన్మోహన్రావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, చావలి రామరాజు మొదలగు వారు భట్టి విక్రమార్క ని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.

## దళిత బంధు అర్హుల గుర్తింపు



**సత్తుపల్లి, అక్టోబర్ 06(న్యూస్) :** సత్తుపల్లి మండల పరిధిలోని సదాశివునిపాలెం గ్రామం లో దళిత బంద్ లబ్ది దార్లు గుర్తింపు కార్యక్రమం ములో భాగముగా పీడీ విద్యా చందన , సర్పంచ్, తుంబూరు సరస్వతి దామోదర్ రెడ్డి , ఉప సర్పంచ్ కాల్నేని వెంకటేశ్వరరావు, దళిత బంధు అప్లికేంట్లు ,పంచాయతి సెక్రటరీ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు......

## బిఆర్ఎస్ లో కి చేరికలు



**మధిర, అక్టోబర్ 6( మనం న్యూస్) :** మధిర మున్సిపాలిటీ ఒకటవ వార్డ్( జిలుగుమాడు ) మరియు ఎనిమిదవ వార్డ్ నుంచికాంగ్రెస్ పార్టీకి చెందిన వీరంశెట్టి సీతారామయ్య వీరంశెట్టి కృష్ణారావు వినుకొండ మురళి పసందుల బ్రహ్మం నాగ చారి తదితరులు అదిర మున్సిపాలిటీ కో ఆప్షన్ నెంబర్ రాఘవరావు ఆధ్వర్యంలో ఖమ్మం జడ్పీ చైర్మన్ మధిర అసెంబ్లీ అభ్యర్థి శ్రీ లింగాల కమల్ రాజు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఐఇఓ



**ఎర్రుపాలెం, అక్టోబర్ 6 ( మనం న్యూస్):** మండల పరిధిలోని బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కె రవిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని రికార్డులను పరిశీలించి, తరగతి గదులను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి రోజు కళాశాలకు వచ్చి కళాశాలకు మంచి పేరు తేవాలని, మంచి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల యొక్క హాజరు, ఉత్తీర్ణత శాతం పెంచి కళాశాల ప్రగతిని సాధించడానికి కృషి చేయాలని, ప్రిన్సిపల్ రమణారెడ్డికి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## ఎస్ఐని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఎర్రుపాలెం, అక్టోబర్ 6 (మనం న్యూస్):** ఎమ్మార్పీఎస్ ఎర్రుపాలెం మండల అధ్యక్షుడిగా ఎన్నిక అయినా మేకల వరయ్య మాదిగ, ఎంఎస్పి మండల కో కన్వీనర్ గా ఎన్నికైన గట్టి గుండె కిషోర్ మాదిగ ఎర్రుపాలెం మండల ఎస్సై సురేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సునీల్ మాదిగ పాల్గొన్నారు.

## 8న ఆత్మగౌరవ సభకు ముదిరాజులు తరలి రావాలి...

**దంతాలపల్లి, అక్టోబర్ 6 (మనం న్యూస్):** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో ఈ నెల 8న నిర్వహించే ముదిరాజుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని దంతాలపల్లి మండల ముదిరాజ్ కుల సంఘం నాయకులు రొయ్యల సత్యనారాయణ అన్నారు. దంతాలపల్లి మండల కేంద్రంలో మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ పంపిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజుల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా జరిగే భారీ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి ఇంటికి ఒకరు చొప్పున తరలివచ్చి మన సత్తా ఏంటో రాష్ట్రంలో ఉన్న పాలకులకు పార్టీలకు కనువిప్పు కలిగేలా చూపించే విధంగా విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ బిజెపి ఆశావాహ అభ్యర్థి డాక్టర్ లునావత్ నెహ్రూ నాయక్,దాసరి మురళి,రొయ్యల రమేష్,అల్లం సాయికుమార్, చిలుముల సంపత్,రేగుల సంతోష్,రేగుల వెంకటయ్య,సోమలక్ష్మి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవం



**ఖమ్మం అక్టోబర్ 6(మనం బ్యూరో):** ఖమ్మం నగరంలోని 2, 3, 36, 41వ డివిజన్ లో రూ.4.69కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.శుక్రవారం ఖమ్మం నగరం లోని 41వ డివిజన్ సీక్వెల్ రోడ్ నందు సుడా నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్స్ ను ప్రారంభించారు. ఎస్డిఎఫ్ రూ.90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. ఎల్ఆర్ఎస్ నిధులు రూ.20 లక్షలుతో నిర్మించిన సీసీ రోడ్స్ నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. 2వ డివిజన్ ఎల్ఆర్ఎస్, ఎస్డిఎఫ్ నిధులు రూ.1.10 కోట్లతో సీసీ రోడ్స్ మరియు సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.3వ డివిజన్ బల్లేపల్లి నందు ఎస్డి ఎఫ్, ఎల్ఆర్ఎస్ నిధులు రూ.1.15కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్స్ మరియు సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 36వ డివిజన్ ట్రంక్ రోడ్ నందు ఎస్డిఎఫ్ నిధులు రూ.90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్స్ మరియు కవర్ స్లాబ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.గాంధి చౌక్, గోల్ కాంప్లెక్స్ వద్ద ఎల్ఆర్ఎస్ నిధులు రూ.24 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, పసుమర్తి రాంమోహన్, దండా జ్యోతి రెడ్డి, పగడాల నాగరాజు, వేములపల్లి వెంకటేశ్వరరావు, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణా రావు, కొత్త వేంకటేశ్వర రావు, నున్నా మాధవరావు, కోనకంచి ప్రసాద్, నగేష్, నర్రా యల్లయ్య, కుర్రా మాధవ రావు, తోట వీరభద్రం, దొన్వాన్ రవి, కోటి, సుబ్బారావు, సద్దాం స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో నేడే జెసి మాల్ ప్రారంభం

### ప్రముఖ హీరోయిన్ రీతు వర్మ రాక




**ఖమ్మం,అక్టోబర్ 6(మనం న్యూస్):** ఖమ్మంలో నేడు శనివారం ఉదయం 10:30 గంటలకు జెసి మాల్ ఫ్యాషన్ ఫర్ ఆల్ ప్రారంభం కానుంది. ఖమ్మం నగరంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో అధునాతన హంగులతో నిర్మించిన నూతన జెసి మాల్ ను ప్రముఖ హీరోయిన్ రీతు వర్మ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా ప్రారంభం కానుంది. మునుపెన్నడు చూడని వెరైటీ డిజైన్లు, అదిరిపోయే వస్త్రాలు , ఉమెన్స్ వేర్, కిడ్స్ వేర్, మెన్స్ వేర్ ఆకట్టుకునే విధంగా రూపొందించిన వెరైటీ వస్త్రాలు ఇప్పుడు మన ఖమ్మంలో ఆవిష్కృతం కానుంది. మేనేజింగ్ డైరెక్టర్లు కృష్ణ రావు , వెంకటరెడ్డి, నగర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

## చెరువులో చేప పిల్లలను పోసిన నాయకులు

**–ముదిరాజ్ మహాసభ నాయకులు సహదేవ్..**

**–బా రా స ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మద్దిరాల వీరస్వామి**



**దంతాలపల్లి, అక్టోబర్06 (మనం న్యూస్):** మండలం కుమ్మరికుంట్ల గ్రామంలోని పెద్దచెరువు లో.76వేల చేప పిల్లలు (90–100 సైజు )పోశారు ఈ కార్యక్రమానికి ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్లా సహాదేవ్,బి ఆర్ యస్ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మద్దిరాల వీరస్వామి పాల్గొని చేప పిల్లలను చెరువులో పోశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులో చేప పెంపకానికి ప్రభుత్వం ఎంతగానో సహకరిస్తున్నదని అన్నారు చెరువులు నిండు కుండ ను తలపిస్తుండగా చేపపిల్లల పెంపకానికి అనువుగా ఉన్నదని వాటిని జాగ్రత్తగా పెంచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ చీఫ్ ప్రమోటార్ కొత్తూరు రమేష్, కుమ్మరికుంట్ల పంచాయతీ కార్యదర్శి శ్రీమతి సృజన, గ్రామ ఉప సర్పంచ్ చామకూరి సత్తమ్మ, దంతాలపల్లి మండల బిఆర్ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షులు, గ్రామపంచాయతీ వార్డ్ సభ్యుడు మద్దిరాల వీరాస్వామి, చావ నాకనారి వెంకన్న,ముదిరాజ్ సొసైటీ ఉపాధ్యక్షుడు బత్తిని మల్లయ్య,సొసైటి నాయకులు బత్తిని యాకయ్య, చిల్లా నిరంజన్, ఏడెల్లి వెంకన్న,గుంటుక నర్సయ్య,గుంటుక మహేష్,మామిడి వెంకన్న, బత్తిని సోమయ్య జిల్లా సొసైటీ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు

## ముదిరాజ్ లకు చేప పిల్లలు అందిచండంలో గోల్మాల్..

**–పట్టించుకోని ప్రభుత్వం, ఉన్నత అధికారులు..–మేప జిల్లా ఉపాధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్**



దంతాలపల్లి, అక్టోబర్ 06(మనం న్యూస్): చేపల పెంపకం మత్స్యకారుల రైతులకు నికర ఆదాయం ఇస్తుందని చేపల సాగు పిల్లల పంపిణీలో పిల్లల ఎంపిక వాటి రవాణాల్లో జాగ్రత్తలు లేకుండా ఇష్టంనుసారంగా వ్యవహరిస్తుందని మేప జిల్లా ఉపాధ్యక్షుడు చిల నిరంజన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,నిటారు మధ్యాహ్నం ఒంటి గంటకి పంపిణీ కార్యక్రమం చేపట్టి ముదిరాజులను ముంచుతున్న అధికారులు,ప్రతికూల పరిస్థితులను తట్టుకునేలా,మంచి రుచి ఉండేలా అనువైన చేపలను ఎంపిక చేసుకోవాలి కానీ అధికారుల మామూలు మత్తులో ఉండి నాణ్యత లేని పిల్లలను,76 వేల పిల్లలను పంపాల్సి ఉండగా,లెక్కకు రాకుండా ఇష్టానుసారంగా చేపలను పంపిణీ చేసి లెక్క చూపిస్తూ తూకం వేస్తూ పంపిణీ చేయాల్సి ఉండగా ఇవన్నీ మరిచి ఇష్టానుసారంగా చేపలు పంపిణీ చేస్తున్న వారిపై ఉన్నంత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పోల్దాస్ యాకయ్య, ధర్మయ్య, రామకృష్ణ, వెంకన్న రాములు పాల్గొన్నారు.